
BCINEET
OTT DISTRIBUTION RELEASE

# సినీ చిత్ర
THERE'S SOMETHING HERE FOR EVERYONE
Daily సినిమా e-News Paper

GET FLAT 25% OFFER*
USE CODE : NEW25
ON BCINEET OTT ALL SUBSCRIPTIONS
bcineet
Download the app now >

సంపుటి : 01 | సంచిక : 125 | సోమవారం | 18-05-2026 | ఎడిటర్ : బోయపాటి డి కే | ఫోన్ : 7337375938

# ‘పెద్ది’ డీల్స్‌తో ట్రేడ్ షాక్



రామ్ చరణ్ హీరోగా రూపొందుతున్న పెద్ది చిత్రంపై రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ స్థాయిలో అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాను జూన్ 4న విడుదల చేయనున్న నేపథ్యంలో మూవీ టీమ్ ఇప్పటికే ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేసింది. అదే సమయంలో సినిమా విడుదలకు సంబంధించిన అన్ని పనులను కూడా పూర్తి చేసే దిశగా మూవీ బృందం ముందుకు సాగుతోంది. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన రెండు తెలుగు రాష్ట్రాల థియేట్రికల్ హక్కులు అమ్ముడైనట్లు సినీ వర్గాల్లో వార్తలు వినిపిస్తున్నాయి.

ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం నైజాం ఏరియా హక్కులు రూ. 63 కోట్లకు విక్రయించబడగా, ఆంధ్ర ప్రాంత హక్కులు రూ. 75 కోట్లకు, సీడెడ్ హక్కులు రూ. 27 కోట్లకు అమ్ముడైనట్లు తెలుస్తోంది. ఈ లెక్కన చూస్తే కేవలం రెండు తెలుగు రాష్ట్రాల్లోనే ఈ సినిమాకు సుమారు రూ. 165 కోట్ల ప్రీ రిలీజ్ బిజినెస్ జరిగినట్లు సమాచారం. ఇక తెలుగు రాష్ట్రాల్లోనే ఇంత భారీ స్థాయిలో బిజినెస్ జరగడంతో ప్రపంచవ్యాప్తంగా కూడా ఈ సినిమాపై మంచి డిమాండ్ ఉన్నట్లు తెలుస్తోంది. ఓవరాల్‌గా చూస్తే భారీ టార్గెట్‌తోనే పెద్ది చిత్రం బాక్సాఫీస్ బరిలోకి దిగబోతున్నట్లు సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.



# ప్రియాంక మోహన్‌కు మరో భారీ ఛాన్స్

కోలీవుడ్ స్టార్ ధనుష్, దర్శకుడు మారి సెల్వరాజ్ కాంబినేషన్‌లో వచ్చిన చిత్రం ‘కర్ణన్’. తమిళనాడులో జరిగిన కొన్ని సంఘటనల ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రం 2021లో విడుదలై కమర్షియల్ హిట్‌గా నిలిచింది. ఈ క్రమంలోనే ధనుష్‌తో మరోసారి మారి సెల్వరాజ్ చేతులు కలిపాడు. ఈయనతో కలిసి ధనుష్ తన 56 చిత్రాన్ని చేయబోతున్నాడు. వేల్ ఫిల్మ్ ఇంటర్ నేషనల్ సంస్థ నిర్మించబోతున్న ఈ చిత్రంపై ఎప్పుడో అఫీషియల్ అప్డేట్ వచ్చినప్పటికీ ఇప్పటి వరకు పట్టాలెక్కలేదు. ఈ సినిమా ఇంకా లేట్ అయ్యే అవకాశాలు ఉన్నాయని భావించిన డైరెక్టర్ మారి.. ప్రస్తుతం తన తదుపరి ప్రాజెక్టుపై ఫోకస్ పెట్టినట్లు టాక్.

ఈ మేరకు యంగ్ హీరో కతిర్‌తో చేతులు కలిపారు. అయితే.. వీరిద్దరి కలయికలో వస్తున్న చిత్రం 2024 లో వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న ‘వాజై’కు సీక్వెల్‌గా రాబోతున్నట్లు వార్తలు వస్తుండగా.. తాజాగా సమాచారం మేరకు ఇది పూర్తిగా కొత్త కథ అని టాక్. అలాగే ఈ ప్రాజెక్ట్ కోసం ఇళయరాజా మొదటిసారిగా మారి సెల్వరాజ్‌తో కలిసి పనిచేస్తున్నారు. ఇక ఈ సినిమా షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానున్నట్లు కోలీవుడ్ వర్గాల్లో టాక్ వినిపిస్తుండగా.. ఇందులో హీరోయిన్‌గా ప్రియాంక మోహన్‌ను హీరోయిన్‌గా ఫిక్స్ చేశారట. దీనిపై త్వరలోనే అఫీషియల్ అప్డేట్ వచ్చే అవకాశాలు కూడా ఉన్నట్లు టాక్.

# లోకేష్ స్టైల్‌లో డార్క్ లవ్ స్టోరి

‘ఖైదీ’, ‘విక్రమ్’, ‘లియో’ వంటి ఇండస్ట్రీ హిట్లతో టాలీవుడ్, కోలీవుడ్‌లలో తనదైన మార్క్ క్రియేట్ చేసిన డైరెక్టర్ లోకేష్ కనగరాజ్. గతంలో కొన్ని చిత్రాల్లో అతిథి పాత్రల్లో మెరిసిన ఆయన, ఇప్పుడు పూర్తిస్థాయి హీరోగా ‘డీసీ’ మూవీతో లీడ్ రోల్ పోషిస్తున్నారు. వైవిధ్యభరితమైన చిత్రాల దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్ (‘కెప్టెన్ మిల్లర్’ ఫేమ్) తెరకెక్కిస్తున్న ఈ యాక్షన్ లవ్ డ్రామా ట్రైలర్ కేన్స్ వేదికగా గ్లోబల్ ఆడియన్స్ ముందుకు వచ్చి రికార్డు వ్యూస్‌తో దూసుకుపోతోంది.

సుమారు 3 నిమిషాల నిడివి ఉన్న ఈ ట్రైలర్ ఆద్యంతం ఉత్కంఠ రేకెత్తించేలా సాగింది. ఇందులో లోకేష్ కనగరాజ్ ‘దేవదాస్’ పాత్రలో, బ్యూటిఫుల్ వామికా గబ్బి ‘చంద్ర’ పాత్రలో కనిపించారు. ఈ ఇద్దరి పేర్ల (దేవదాస్ – చంద్ర) మొదటి అక్షరాలతోనే ఈ చిత్రానికి ‘డీసీ’ అనే టైటిల్ పెట్టినట్లు స్పష్టమవుతోంది. ట్రైలర్ ప్రకారం.. చిన్నతనంలోనే కోల్‌కతాలోని వ్యభిచార కూపంలోకి నెట్టబడిన చంద్ర అనే అమ్మాయి చుట్టూ కథ మొదలవుతుంది.

ఆమె అక్కడ ఒక డాక్టర్‌ను చంపి పరారీలో ఉండగా, మరోవైపు ఒక పోలీస్ ఆఫీసర్‌ను చంపిన నేరస్థుడిగా దేవదాస్ పరిచయమవుతాడు. సమాజం దృష్టిలో క్రిమినల్స్‌గా మారిన ఈ ఇద్దరి మధ్య చిగురించిన విలక్షణమైన ప్రేమ, వీరిని పట్టుకోవడానికి పోలీసులు వేసిన వల, ఈ ప్రయాణంలో వచ్చే బాంబు పేలుళ్లు, యాక్షన్ సీక్వెన్సులు ట్రైలర్‌ను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లాయి. ముఖ్యంగా ట్రైలర్ ముగింపులో సూర్యాస్తమయం వేళ ఒక కొండపై ఈ జంట నిలబడే విజువల్ మైండ్ బ్లోయింగ్‌గా ఉంది.




# హనుమాన్ 3D వర్షన్ రిలీజ్ డేట్ వచ్చేసింది

తేజ సజ్జ హీరోగా అమృత అయ్యర్ హీరోయిన్‌గా ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో రూపొందిన హనుమాన్ చిత్రం 2024 సంక్రాంతి పండుగ సందర్భంగా విడుదలై అద్భుతమైన విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ సినిమాను 3డి వర్షన్‌లో కూడా విడుదల చేయనున్నారు. తాజాగా అందుకు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడింది. ఈ సినిమా 3D వర్షన్‌ను 2026 జూన్ 25వ తేదీన విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇప్పటికే అద్భుతమైన విజయాన్ని అందుకున్న ఈ సినిమా 3డి వర్షన్ ప్రేక్షకులను ఏ స్థాయిలో ఆకట్టుకుంటుందో చూడాలి. వరలక్ష్మి శరత్‌కుమార్, సముద్రఖని, వెన్నెల కిషోర్, గెటప్ శీను, వినయ్ రాయ్ ముఖ్యపాత్రల్లో నటించిన ఈ చిత్రాన్ని ప్రైమ్ షో ఎంటర్టైన్మెంట్ బ్యానర్‌పై నిర్మించారు.



# సినీ చిత్ర

THERE'S SOMETHING HERE FOR EVERYONE

Daily సినిమా e-News Paper

సంపుటి : 01 | సంచిక : 125 | సోమవారం | 18-05-2026 | ఎడిటర్ : బోయపాటి డి కె | ఫోన్ : 7337375938



BCINEET OTT DISTRIBUTION RELEASE

GET FLAT 25% OFFER*
USE CODE : NEW25
ON BCINEET OTT ALL SUBSCRIPTIONS
bcineet
Download the app now >


## ‘ఆదర్శ కుటుంబం’ కోసం రీమిక్స్ సాంగ్?




సంక్రాంతికి వస్తున్నాం వంటి భారీ విజయానంతరం విక్టరీ వెంకటేష్, త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో రూపొందుతున్న ఆదర్శ కుటుంబం (ఏకే 47) చిత్రంలో హీరోగా నటిస్తున్నాడు. సినిమా టైటిల్ చూసి ఇది పూర్తి స్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అని మొదట ప్రేక్షకులు భావించారు. అయితే ఇందులో కుటుంబ భావోద్వేగాలతో పాటు యాక్షన్ సన్నివేశాలు కూడా భారీ స్థాయిలో ఉండబోతున్నట్లు సమాచారం. ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా కనిపించనుండగా, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్నారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్? బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో ఈ మూవీ నిర్మితమవుతోంది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఓ క్రేజీ న్యూస్ వైరల్ అవుతోంది.

ఈ సినిమాలో ఓ రీమిక్స్ సాంగ్‌ను పెట్టాలని త్రివిక్రమ్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఆసక్తికర విషయం ఏమిటంటే, అది వెంకటేష్ పాత సినిమాల్లోని పాట అని టాక్ వినిపిస్తోంది. ఇటీవల రీమిక్స్ పాటలకు ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభిస్తున్న నేపథ్యంలో ఆదర్శ కుటుంబంలో ఏ పాటను రీమిక్స్ చేస్తారోనని వెంకటేష్ అభిమానులతో పాటు సినీ ప్రేక్షకులు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ఫుల్ స్పీడ్‌లో కొనసాగుతోంది. వెంకటేష్ – త్రివిక్రమ్ కాంబోకి ప్రధాన బలం అయిన కామెడీ ఈ మూవీలో కూడా పుష్కలంగా ఉండబోతున్నట్లు సమాచారం. నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి తర్వాత వెంకీ – త్రివిక్రమ్ కాంబోలో రానున్న మూవీ కావడంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

## ఎవ్వరూ ఊహించని రన్‌టైమ్‌తో నాగబంధం!

పెద్దకాపు సినిమా ద్వారా హీరోగా వెండితెరకు పరిచయమైన విరాట్ కర్ణ ప్రస్తుతం నాగబంధం అనే చిత్రంలో ప్రధాన పాత్రలో నటిస్తున్నాడు. ఈ సినిమాలో నభా నటేష్, ఐశ్వర్య మీనన్ హీరోయిన్లుగా కనిపించనుండగా అభిషేక్ నామ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని జూలై 3న విడుదల చేయనున్నారు. ఇప్పటివరకు ఈ సినిమా నుంచి విడుదలైన ప్రచార చిత్రాలు ప్రేక్షకులను ఎంతో ఆకట్టుకోవడంతో మూవీపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. తాజాగా ఈ సినిమా రన్‌టైమ్‌కు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం నాగబంధం సినిమా ఏకంగా 3 గంటల 17 నిమిషాల భారీ రన్‌టైమ్‌తో ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు తెలుస్తోంది. సాధారణంగా ఇంత పెద్ద రన్‌టైమ్‌తో సినిమాలను విడుదల చేయడంలో మేకర్స్ కొంత వెనకడుగు వేస్తుంటారు. సినిమా ఏ మాత్రం బోర్ కొట్టినా నెగటివ్ టాక్ వచ్చే అవకాశం ఉంటుందనే భావన ఇందుకు ప్రధాన కారణం. అలాంటి పరిస్థితుల్లో కూడా ఈ చిత్రాన్ని భారీ రన్‌టైమ్‌తో సిద్ధం చేయడం చూసి ఇందులో కచ్చితంగా మంచి గ్రిప్పింగ్ స్టోరీ, బలమైన స్క్రీన్‌ప్లే ఉంటుందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరి నాగబంధం ప్రేక్షకులను ఏ స్థాయిలో ఆకట్టుకుంటుందో చూడాలి. కిషోర్ అన్నపురెడ్డి, నిషిత నాగిరెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రానికి అభే సంగీతం అందిస్తున్నారు.




## గెస్ట్ రోల్‌లో తారక్?



యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రంలో హీరోగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ మూవీ షూటింగ్‌తో బిజీగా ఉన్న తారక్. మరో టాలీవుడ్ హీరో సినిమాలో అతిథి పాత్రలో కనిపించబోతున్నారనే వార్త ప్రస్తుతం వైరల్ అవుతోంది. ప్రస్తుతం మాస్ మహారాజా రవితేజ ‘ఇరుముడి’ చిత్రంలో హీరోగా నటిస్తున్నారు. ఈ సినిమాలో ప్రియ భవాని శంకర్ హీరోయిన్‌గా కనిపించనుండగా, శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్నారు.

ఈ చిత్రంలో రవితేజ అయ్యప్ప భక్తుడి పాత్రలో కనిపించబోతున్నాడు. ఇక ఈ సినిమాలో ఓ కీలక పాత్ర ఉండగా, ఆ పాత్ర కోసం మేకర్స్ తారక్‌ను సంప్రదించినట్లు టాక్ వినిపిస్తోంది. ఈ విషయంపై ఆయన కూడా సానుకూలంగా స్పందించినట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో ‘ఇరుముడి’లో కీలకమైన అతిథి పాత్రలో తారక్ కనిపించే అవకాశముందని వార్తలు వస్తున్నాయి. ఒకవేళ నిజంగానే తారక్ ఈ చిత్రంలో భాగమైతే సినిమాపై అంచనాలు మరింత పెరిగే అవకాశముందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. అయితే దీనిపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## మల్టీస్టారర్ నుంచి త్రిష ఔట్..?



దాదాపు 46 ఏళ్ల తర్వాత ఇండియన్ సినిమా లెజెండ్స్ సూపర్‌స్టార్ రజినీకాంత్, ఉలగనాయగన్ కమల్ హాసన్ ఒకే స్క్రీన్‌పై కనిపించబోతున్నారనే వార్త ‘ఖఇఞ=ఖ’ అనౌన్స్‌మెంట్ గ్లింప్స్‌తోనే ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో కీలకమైన పాత్ర కోసం త్రిషను సంప్రదించగా, ఆమెకు ఏకంగా రూ. 12 కోట్ల భారీ రెమ్యునరేషన్ ఆఫర్ చేసినట్లు ప్రచారం జరిగింది. అయితే, తాజా సమాచారం ప్రకారం త్రిష ఈ మెగా ప్రాజెక్ట్‌కు నో చెప్పినట్లు కోలీవుడ్ మీడియాలో కథనాలు వస్తున్నాయి.

త్రిష ఈ ప్రాజెక్ట్ వదులుకోవడానికి గల కారణాలపై సోషల్ మీడియాలో ప్రధానంగా పొలిటికల్ యాంగిల్ వినిపిస్తోంది. ఈ సినిమాను ఉదయనిధి స్టాలిన్‌కు చెందిన ప్రముఖ నిర్మాణ సంస్థ ‘రెడ్ జెయింట్ మూవీస్’ కమల్ హాసన్‌తో కలిసి నిర్మిస్తోంది. ప్రస్తుత తమిళనాడు రాజకీయ పరిణామాల నేపథ్యంలో.. అధికార పక్షంలో ఉన్న డీఎంకే కి వ్యతిరేకంగా, కొత్త పార్టీ పెట్టి పొలిటికల్ ఎంట్రీ ఇచ్చిన సీఎం విజయ్‌కు త్రిష అత్యంత ఆప్తురాలిగా, మద్దతుదారుగా కొనసాగుతున్నారు. ఈ క్రమంలో, భవిష్యత్తులో రాజకీయంగా ఎలాంటి వివాదాలు తలెత్తకుండా ఉండటానికి, ప్రతిపక్షంలో ఉన్న ఉదయనిధి సంస్థ నిర్మించే సినిమాలో భాగం కావద్దని సీఎం విజయ్.. త్రిషకు ముందుజాగ్రత్తగా సూచించారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. తన స్నేహితుడు విజయ్ మాటను గౌరవించి, ఆమె రూ. 12 కోట్ల ఆఫర్‌ను కూడా పక్కన పెట్టిందని పుకార్లు షికారు చేస్తున్నాయి.

అంతే కాదు గతంలో కమల్ హాసన్ సరసన త్రిష హీరోయిన్‌గా నటించిన ‘మన్మథబాణం’, ‘చీకటిరాజ్యం’ వంటి సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయాలను అందుకోలేదు. అలాగే ఇటీవల మణిరత్నం–కమల్ కాంబోలో వచ్చిన ‘థగ్ లైఫ్’ చిత్రానికి కూడా మిశ్రమ సెంటిమెంట్స్ ఉండటంతో, కమల్‌తో కంటిన్యూస్ ఫ్లాప్ సెంటిమెంట్‌ను బ్రేక్ చేయలేక కూడా ఆమె ఈ లైనప్ నుండి తప్పుకోవాలని భావిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం త్రిష సూర్య సరసన నటించిన ‘వీరభద్రుడు’ (కరుప్పు) ఘనవిజయం సాధించగా.. టాలీవుడ్‌లో మెగాస్టార్ చిరంజీవి పక్కన ‘విశ్వంభర’ చిత్రంలో నటిస్తూ బిజీగా ఉన్నారు. ఈ భారీ మల్టీస్టారర్ తిరస్కరణ వార్తలపై త్రిష లేదా ‘రెడ్ జెయింట్ మూవీస్’ అధికారికంగా స్పందించాల్సి ఉంది.

## మెగా అభిమానులకు గుడ్ న్యూస్




మెగాస్టార్ చిరంజీవి, బ్లాక్‌బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి కాంబినేషన్‌లో రాబోతున్న భారీ ప్రాజెక్ట్ ‘మెగా–158’. గతంలో వీరిద్దరి కాంబోలో వచ్చిన ‘వాల్తేరు వీరయ్య’ బాక్సాఫీస్ వద్ద రికార్డుల వర్షం కురిపించడంతో, ఆ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ మూవీ షూటింగ్ ఎప్పుడెప్పుడు ప్రారంభమవుతుందా అని మెగా అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఈక్రమంలో.. మెగాస్టార్ చిరంజీవి.. తాను జిమ్‌లో సరికొత్త లుక్ కోసం కష్టపడుతున్న ఒక పవర్‌ఫుల్ వీడియోను షేర్ చేస్తూ.. “ప్రతి రోజూ మన పరిధులను అధిగమించడానికి లభించే మరో అవకాశం... నా ప్రియ మిత్రుడు బాబీతో కలిసి ‘మెగా–158’ ద్వారా మరో ఎప్పటికీ గుర్తుండిపోయే సరికొత్త ప్రయాణాన్ని ప్రారంభించడానికి, పూర్తి ఉత్సాహంతో, ఉద్వేగంతో సిద్ధంగా ఉన్నాను. ప్రారంభోత్సవ వేడుక మే 21న జరనుందని చెప్పడంతో మెగా అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు.

# సినీ చిత్ర

THERE'S SOMETHING HERE FOR EVERYONE

Daily సినిమా e-News Paper



BCINEET OTT DISTRIBUTION RELEASE

GET FLAT 25% OFFER*
USE CODE : NEW25
ON BCINEET OTT ALL SUBSCRIPTIONS
bcineet
Download the app now >



సంపుటి : 01 | సంచిక : 125 | సోమవారం | 18-05-2026 | ఎడిటర్ : బోయపాటి డి కే | ఫోన్ : 7337375938


# భీంసేరి చిత్రం ఇప్పుడు అమెజాన్ ప్రైమ్ మరియు

# బి సినీ ఈటీ ఓటిటి లలో స్ట్రీమింగ్ !!!

మహేష్ పెగ్గర్ల, సిరి రావులాచారి, కుమార్ ఐటమ్, సుమన్, సునీల్, స్వప్న సంద, సౌజన్య, రాము ప్రధాన పాత్రల్లో దుర్గపల్లి ప్రభాకర్ నిర్మాతగా రవీంద్ర పూరి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం భీంసేరి. ఈ చిత్రాన్ని అమెజాన్ ప్రైమ్ మరియు బి సినీ ఈటీ

ఓటిటి లలో డైరెక్ట్ గా బి సినీ ఈటీ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ద్వారా విడుదల చేశారు.

ఒక క్రూరమైన పోలీస్ అధికారిణి తన అధికారాన్ని దుర్వినియోగం చేసి, ఒక నిరుపేద కుటుంబాన్ని దారుణమైన అన్యాయంతో నాశనం చేస్తుంది. ఆ దుర్ఘటన నుండి ప్రాణాలతో బయటపడిన ఏకైక వ్యక్తి, ఒక బలమైన, దృఢ సంకల్పం గల మహిళ, ప్రతీకారం తీర్చుకోవాలనే తీవ్రమైన కోరికతో బూడిద నుండి తిరిగి పుంజుకుంటుంది. ఆమె ఆ అధికారిణి కోసం వేటాడుతుండగా, కొన్ని చీకటి నిజాలు వెలుగులోకి వస్తాయి. ఇది అధికారం, అపరాధభావం మరియు న్యాయం మధ్య ఒక ఉత్కంఠభరితమైన పోరాటానికి దారితీస్తుంది, ఇది భీంసేరి చిత్ర ఇతివృత్తం.

ఆసక్తికరంగా సాగే ఈ చిత్రం ఇప్పుడు అమెజాన్ ప్రైమ్ మరియు బి సినీ ఈటీ

ఓటిటి లలో స్ట్రీమ్ అవుతోంది, చక్కటి కథ కథనలతో రూపొందిన ఈ సినిమాను కుటుంభ సభ్యులు మొత్తం కలిసి చూడవచ్చు.

భీంసేరి చిత్రం అమెజాన్ మరియు బి సినీ ఈటీ

ఓటిటి లలో స్ట్రీమ్ అవుతున్న సందర్భంగా చిత్రం యూనిట్ ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించింది, ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులు, బి సినీ ఈటీ ఓటిటి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పాల్గొన్నారు.







